క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

దుబ్బాకరూరల్: మండలంలోని రాజక్కపేట గ్రామంలో ఆంజనేయ దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసి నూతన శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అలాగే నాగదేవత ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. సుప్రభాతసేవ, వేద పారాయణం, యజ్ఞ కార్యక్రమం, గణపతి పూజ, సర్వ దేవతల పూజలు, అభిషేక హోమాలు, మహానివేదం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్ పౌండేషన్ వ్యవస్థాపకుడు కొమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కథల పోటీల్లో సత్తా చాటిన విద్యార్థి



అఖిల

చిన్నకోదూరు(సిద్దిపేట): మాచిరాజు సాహిత్య పీఠం హైదరాబాద్ వారు బుధవారం తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని అనంతసాగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి అఖిల ప్రతిభ చూపి బహుమతికి ఎంపికయ్యారని హెచ్‌ఎం జ్యోతి తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే సమావేశంలో ఆమెకు నగదు బహుమతి, జ్ఞాపిక, కథల పుస్తకం బహూకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలి



మాట్లాడుతున్న రామకృష్ణ ప్రభు

దుబ్బాక: కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 46 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని బహుజన లెబరల్ ఫ్రంట్ జాతీయ చైర్మన్ రామకృష్ణ ప్రభు అన్నారు. బుధవారం దుబ్బాకలో బీసీ ఉద్యమ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలకు సరైన వాటా దక్కడం లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటచారి, చంద్రయ్య, సుమన్, రాజేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఉపేందర్, రాజశేఖర్, ముత్యాలు, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శవ పేటిక అందజేత



శవ పేటికను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక నిర్వాహకులకు శవ పేటిక(బాడీ ఫ్రీజర్)ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్, ఆత్మారాములు, వనజ, లక్ష్మీనారాయణ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): ఈ నెల 27 తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు గీస భిక్షపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల అధ్యక్షులతో కలిసి రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్యం నర్సింహులు, మాజీ జడ్పీటీసీ సిద్ధప్ప, మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, కిషన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ కప్స్ పంపిణీ

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కానుగుల బాలవ్వ జ్ఞాపకార్థం ఆర్మీలో పని చేసే మనువడు రమేశ్ అంగన్‌వాడీ పిల్లలకు బుధవారం స్టీల్ కప్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు.. కనెక్షన్ మరిచారు

- ఎండుతున్న వరి పంటలు
- కొండాపూర్ రైతుల ఆవేదన
- పట్టించుకోని విద్యుత్ అధికారులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు సాగు చేసిన వరి పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ బిగించి ఏడాది గడుస్తున్నా.. కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు.పలుసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జగదేవ్‌పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన జహంగీర్, కనకయ్య కలిసి ఏడాది క్రితం ట్రాన్స్‌ఫార్మర్ కోసం నాలుగు డీడీలు



ఎండు ముఖం పట్టిన వరి

తీశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు.. కానీ కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. దీంతో పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ పడటం వల్ల బోరు మోటర్లు తరుచూ కాలిపోయి ఇబ్బందులు పడుతున్నామని బాధిత రైతులు వాపోయారు. జహంగీర్ ఐదు ఎకరాలు, కనకయ్య రెండెకరాల్లో వరిని సాగు



కొండాపూర్‌లో వ్యవసాయ పొలం వద్ద బిగించిన ట్రాన్స్‌ఫార్మర్

చేశారు. ప్రస్తుతం విద్యుత్ సమస్యలు తీవ్రమయ్యాయని, ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. లైన్‌మెన్‌కు పలుసార్లు చెప్పినా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రస్తుతం వరి పంటలకు నీరందక ఎండుముఖం పడుతున్నాయన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

కేంద్రం కక్ష సాధింపు చర్యలు



సిద్దిపేటజోన్: నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేటజోన్: అధికార బలంతో కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం స్థానిక ముస్తాబాద్ చౌరస్తాలో సోనియాగాంధీపై ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు యాదగిరి మాట్లాడుతూ... దేశ సేవలో ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తూ, తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, రియాజ్, సతీశ్, మధు పాల్గొన్నారు.

ఈడీ ముసుగులో ప్రతిపక్షాలపై దాడులా?

గజ్వేల్: ఈడీ ముసుగులో కేంద్రంలోని బీజేపీ ప్రతి



గజ్వేల్ : ఐఓసీ వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

పక్ష నేతలపై కుట్రలకు పాల్పడుతున్నదని, సోనియా, రాహుల్ గాంధీలపై చార్జిషీట్లు ఇందులో భాగమేనని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి మండిపడ్డారు. కేంద్రం తీరును నిరసిస్తూ గజ్వేల్‌లోని ఐఓసీ వద్ద బుధవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు రాజు, నాయకులు రాములుగౌడ్, సమీర్, రాజశేఖర్‌రెడ్డి, అజహర్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేసినప్పుడే గుర్తింపు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): వృత్తి రీత్యా అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సురేందర్‌గౌడ్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు సురేందర్ గౌడ్ దంపతులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపా



సురేందర్ గౌడ్ దంపతులను సన్మానిస్తున్న చైర్మన్ వెంకటయ్య

ధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. కార్యక్రమంలో అక్బర్‌పేట-భూంపల్లి, దుబ్బాక ఎంఈఓలు డి.అంజయ్య, జోగు ప్రభుదాసు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు రంజిత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాత గెజిట్ ప్రకారమే విలీనం చేయాలి

గ్రామాల్లో రోజంతా చర్చ

అక్కన్నపేట(హుస్నాబాద్): 'విలీనం.. అయోమయం' అక్కన్నపేట మండలంలోని కొన్ని గ్రామాలు హుస్నాబాద్‌లోకి...అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనంపై గ్రామాల్లో రోజంతా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా హుస్నాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఎల్లయ్య, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపెల్లి వీరాచారి బుధవారం సాక్షితో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన ప్రకారమే గ్రామాలను హుస్నాబాద్‌లో విలీనం చేయాలని, ఆ దిశగా ప్రక్రియ వేగంగా కొనసాగేలా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవిస్తామన్నారు. గౌరవెల్లి, జనగామ గ్రామాల ప్రజలు హుస్నాబాద్‌లో విలీనం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. హుస్నాబాద్‌లో విలీనం చేయకపోతే గ్రామస్తులు ఆందోళన బాట పడతారన్నారు.

జెండాను విసిరేయలేదు

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని 13న జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో భాగంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జెండాను విసిరేయలేదని తమను క్యాచ్ పట్టమని ఇచ్చారని తాజా మాజీ సర్పంచ్ ఈదుగాని పేర్కొన్నారు. ముబారస్పూర్ గ్రామానికి చెందిన కరుణాకర్‌కు క్యాచ్ వేస్తే జెండా పట్టుకున్నాడని తెలిపారు. దీనిపై సామాజిక మాధ్యమంలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కోటి కుమార్, కిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అంబేద్కర్ చిత్రపటాల బహూకరణ



తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు అంబేద్కర్ చిత్రపటాలను యూత్ ప్రధాన కార్యదర్శి పోతరాజు రవీందర్ బహూకరించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్ర పటాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు రవి, నరేశ్, కనకయ్య, రాజు, నరేందర్, భానుచందర్‌రావు, చరణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వప్న, వీణ, జ్యోతి పాల్గొన్నారు.

◆ 18న శతాధిక ఆశు పద్య ప్రదర్శన

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని హరిహర రెసిడెన్సీ సమీపంలోని లలిత చంద్రమౌళీశ్వర దేవాలయ మాసోత్సవాల్లో భాగంగా ఆశు పద్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పండరి రాధాకృష్ణ, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ల రాజేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న అవధాని ములగ అంజయ్యచే శతాధిక ఆశు కవిత పద్య ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, కళాకారులు, గాయకులు, సాహితీ ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

◆ మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం... పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి వారం రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో 6 మంది పట్టుబడ్డారు. వారిని సిద్దిపేట కోర్టులో బుధవారం హాజరుపర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి రూ.17వేల జరిమానా విధించారు.

◆ దిష్టి బొమ్మ దహనం చేయడం సరికాదు

జగదేవ్‌పూర్(గజ్వేల్): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం శోచనీయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ప్రతినిధులు కవిత, యాదవరెడ్డి, యాదగిరి అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో జరుగుతున్న చర్చనే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమావేశంలో చెప్పారన్నారు. దీనికి కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మలు దహనం చేయడం దారుణమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, ప్రశాంత్, మహేశ్, కనకయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు దోహదపడుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ధనుంజయ్య, రాజయ్య, శ్రీనివాస్, నాయకులు పెద్ద వెంకట్‌రెడ్డి, మల్లం సురేశ్, ఆదిరాములు, బాల్‌నర్సు, ఆంజనేయులు, మహేశ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన డీటీఓ



మంత్రి పొన్నంకు మొక్క అందజేస్తున్న డీటీఓ క్రిష్టోఫర్

హుస్నాబాద్: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను డీటీఓ పి.క్రిష్టోఫర్ బుధవారం రాత్రి మంత్రిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మంత్రిని కలిసి మొక్క అందజేశారు.

ఉచిత వైద్య పరీక్షలు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మెడిసిటీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

- వంద శాతం రుణమాఫీ కాలేదు
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): జనగామ నియోజకవర్గంలో ఉన్న 125 గ్రామాల్లో వంద శాతం రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. బుధవారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, తోర్నాల గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కొట్లాడి రావాల్సిన నిధులు తీసుకొస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అబద్ధపు హామీలతో గద్దెనెక్కి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ ప్రాంతంలో ఉన్న సాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పారు. అంతకు ముందు తోర్నాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి, సంతోష్‌కుమార్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుమలత మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు భిక్షపతి, వెంకట్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపులకు రాయితీ

గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2025-26 సంబంధించి ఆస్తిపన్ను చెల్లించి 5శాతం రాయితీని పొందాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పన్ను చెల్లించేందుకు రాయితీ ఉన్నదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సేయింట్ జోసెఫ్ స్కూల్ నిర్వాహకులు రూ. 1,67,430 పన్ను చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

దుబ్బాకటౌన్: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 తేదీ వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో అగ్నిమాపక పరికరాలను తప్పక ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ హేమరాజ్ సింగ్, లీడింగ్ ఫైర్ ఆఫీసర్ నరేశ్‌తదితరులున్నారు.

సిద్దిపేట పట్టణంలో...

సిద్దిపేటకమాన్: అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట ఫైర్ అధికారి జి.గుండయ్య తెలిపారు. పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులలో ఫైర్ సిబ్బందితో కలిసి ఆయన బుధవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఆస్పత్రులలో ఫైర్ సేఫ్టీ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకటౌన్: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక అధికారులు

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై బుధవారం పలు ఆస్పత్రుల్లో ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి పరమేశ్వర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియంత్రణ చర్యల గురించి ఫైర్ సిబ్బంది వివరించారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు

కొండపాక(గజ్వేల్): రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కుకునూరుపల్లి మండలంలోని మంగోల్, లకుడారం, కుకునూరుపల్లి గ్రామాల్లో బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నవీన్, కిరణ్‌కుమార్, కనకవ్వ, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ చారి, నాయకులు ఐలయ్య, రవీందర్, బాపురెడ్డి, కనకయ్య, రవి, వీరేశం పాల్గొన్నారు.

తొగుట మండలంలో..

తొగుట(దుబ్బాక): పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి రైతులకు సూచించారు. మండల పరిధిలోని ఘనపురంలో



కొండపాక(గజ్వేల్): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వామి, సీఏలు రాజశేఖర్, మమత, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రవి, శ్రీను, అశోక్‌రెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణ్ పక్వాడ

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ సిబ్బంది పై ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత అన్నారు. నంగునూరు సెక్టార్ పరిధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించి సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన శిశువుకు బాలామృతం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మణప్ప, ఏఎన్‌ఎం, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాను అలవర్చుకోవాలి..

హుస్నాబాద్‌రూరల్: మనం ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయడం వలవర్చుకోవాలని సీడీపీఓ జయ అన్నారు. బుధవారం పోషణ పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో యోగా డే నిర్వహించారు. పిల్లలకు అక్షరాలు నేర్పడంతో పాటు మానసిక ఎదుగుదలకు పోషకాహారం అందించాలని సూచించారు. సూపర్‌వైజర్ తిరుమల తదితరులు ఉన్నారు.



నంగునూరు(సిద్దిపేట): నంగునూరులో సీమంతం, అన్నప్రాసన చేస్తున్న అధికారులు

పోషకాహారంతోనే ఆరోగ్యం

దుబ్బాక: పోషకాహారం తీసుకుంటేనే పిల్లలు, బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 12వ వార్డులో అంగన్‌వాడీ పోషణ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాసు, తిమ్మాపూర్, పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ ఆడిబా, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్రసాద్, శ్యామ్సన్, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



దుబ్బాక : దుబ్బాకలో చిన్నారులకు పోషకాహారం అందిస్తున్న సీడీపీఓ

రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్ర



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ తలపెట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్రను అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలో కొనసాగుతోంది. బుధవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లితో పాటు, మదిర గ్రామం మదన్నపేట గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ శంకర్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి నర్సింహారెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత, మండల ఉపాధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి బాలాగౌడ్, నాయకులు చందు, సత్యనారాయణ, రాములు, పోచయ్య, ఇబ్రహీం, రవి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.